W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

6-10-2025

భద్రాద్రి కొత్తగూడెం





కొనసాగుతున్న కోట మైసమ్మ

## జాతర

ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ జాతర నాలుగో రోజు కొనసాగుతుంది. ఆదివారం సెలవు దినం కావడంతో జాతరకు రద్దీ పెరిగింది. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర సోమవారంతో ముగియనుంది. దేవదాయ శాఖ అధికారులు సోమవారం జాతర ఉండి ఆదాయం లెక్కించనున్నారు

10

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు



మోదీ పథకాలను ప్రజలకు చేరవేయండి

- బూత్ స్థాయి నుండి విజయ యాత్ర ప్రారంభించాలి!
- జిల్లాలో అన్ని స్థానాల నుంచి బిజెపి పోటీ చేస్తుంది

ఖమ్మం, మహా

"

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించి, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో మండల, జిల్లా నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోంది.



### ఆయిల్‌ఫెడ్‌లో అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరపాలి

ఆయిల్ ఫెడ్ సంస్థలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని, రైతు నేత మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం స్వర్ణ భారతి కళ్యాణమండపంలో ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుంబూరు మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది.

05



### జంతు జనన నియంత్రణ ఏది?

వీధి కుక్కల సంఖ్యను తగ్గించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కేంద్రం అలంకారప్రాయంగా మిగిలి పోయింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాలో పట్టణ ప్రగతి నిధుల కింద రూ.40 లక్షలతో జంతు జనన నియంత్ర కేంద్రం భవనాలతో పాటు షెడ్లను నిర్మించి పూర్తి చేశారు.

03



### స్థానిక ఎన్నికల దిశలో రాజకీయ దుమారం

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రిజర్వేషన్ల మార్పులతో పాటు ఉన్నత న్యాయ స్థానాల్లో జరుగుతున్న విచారణలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతున్నాయి. ఈసారి భద్రాద్రి జిల్లా జెడ్పీ పీఠం జనరల్ కేటగిరీగా కేటాయించడంతో ప్రతి పార్టీకి ప్రతిష్ఠాత్మక పోరాటంగా మారిం ది.

07

### లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

**అశ్వాపురం, మహా:** ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని కాలువ బజార్ ఎస్సీ కాలనీ లలో సుమారు 50 మందికి పైగా డయాబెటిక్ మరియు బిపి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్లు కావేరి, సక్కుబాయి, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారులి.




# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి



## మోదీ పథకాలను ప్రజలకు చేరవేయండి

- బూత్ స్థాయి నుండి విజయ యాత్ర ప్రారంభించాలి!
- జిల్లాలో అన్ని స్థానాల నుంచి బిజెపి పోటీ చేస్తుంది
- బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు

**ఖమ్మం, మహా:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించి, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో మండల, జిల్లా నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోంది. ఆ నిధుల విలువను ప్రజలకు తెలియజేయండి" అని పిలుపునిచ్చారు. "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలి" అన్నారు. "వచ్చే ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ ఆధిపత్యం సాధించాలి. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి శ్రమతోనే విజయం సాధ్యమని" తెలిపారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కమిటీలను తక్షణం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. "ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బూత్ వారీగా కార్యకర్తలను సమన్వయం చేయండి. స్థానిక నాయకులే ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలి. పార్టీ అభ్యర్థుల గెలుపు ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుంది" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీలన్నీ విఫలమై ప్రజలను మోసం చేసింది. ఇక ప్రజలు మార్పు కోరుతున్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వం కావాలని ప్రతి కార్యకర్త హృదయపూర్వకంగా నమ్ముతూ శ్రమించాలి" అని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రధాని మోదీ ప్రభుత్వమే గ్రామీణ అభివృద్ధి కేంద్రంగా నిలుస్తోంది. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్ మిషన్, పీఎం కిసాన్ వంటి పథకాలు గ్రామీణ భారతాన్ని మారుస్తున్నాయి. ఈ పథకాల ప్రభావం ఖమ్మం జిల్లాలో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విజయాలను ప్రజలకు వివరించాలి" అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు గంట్యాల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, మందడపు సుబ్బారావు, నున్న రవికుమార్ , పుల్లారావు యాదవ్, డాక్టర్ శీలం పాపారావు నంబూరి రామలింగేశ్వరరావు, వీరెల్లి రాజేష్, వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో సిపిఎం పోటీకి సిద్ధం

- బిజెపి మినహా ఏ పార్టీతో అయినా పొత్తుకు సిద్ధం
- సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్

**సత్తుపల్లి, మహా:** స్థానిక సంస్థలు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం సిద్ధారం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షురాలు రేసు లక్ష్మీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో బిజెపి మినహా ఇతర పార్టీలు ఏమి వచ్చిన పార్టీలతో పొత్తులు, సీట్ల సర్దుబాట్లు ఉంటాయని లేని పక్షంలో ఒంటరిగానే జడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలకు ఎన్నికల బరిలో స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యలగం కృష్ణయ్య,యలగం రాములు,రేగుల గంగులు,మారుతి నారాయణ, రమాదేవి, తోటకూర నారాయణమ్మ,వాసం వెంకటరమణ,రాయిని ఆదినారాయణ,గురువింద రాజయ్య, జమ్ముల రాఘవులు,మంగమ్మ, తిరుపతమ్మ,సుధారాణి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




# పలు గ్రామాల శుభకార్యాలకు గణపారపు మురళి

**బోనకల్ మహా:** బోనకల్ మండల పరిధిలోని ముస్తికుంట్ల గ్రామానికి చెందిన పుట్టా నర్సింహా రావు సిరివెన్నెల దంపతుల ద్వితీయ కుమారుడు సాత్విక్ కుమార్ అన్న ప్రసన్న వేడుకను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ యూత్ నాయకులు గణపారపు మురళి హాజరయ్యారు.తరువాత మండల పరిధిలోని పెద్ద బీరవెల్లి గ్రామానికి చెందిన మాదినేని నవీన్, అపర్ణ నూతన దంపతుల వివాహ వేడుక లో పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి వారి బహుమతిని అందజేశారు.నూరేళ్లు సంతోషంగా జీవించాలని,ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉండాలని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మురళి హరి కృష్ణ. తిరపతిరావు, వేణు,రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చిన యువత

**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామం నుండి మండల కేంద్రం బూర్గంపాడు కు వెళ్ళే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి వాహనలు ప్రమాదాలకు గురికావటం తో పాటు ప్రమాదంలో వాహనదారులు క్షతగాత్రులు కావటం లేదా మృతి చెందటం జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు, నాయకులు పట్టించుకోక పోవటంతో మొరంపల్లి బంజర గ్రామ యువత ఒక అడుగు ముందుకేసి జీతం కోసం పనిచేసే ఉద్యోగులకు ప్రజాసేవకోసం రాజకీయలోకి వచ్చాం అనే చెప్పుకునే నాయకులకు బుద్ధి చెప్పే విధంగా వారి సొంత ఖర్చుతో రోడ్డు పై గుంతలను పూడ్చటంతో యువకులను గ్రామస్థులు అభినందించారు ..



# జంతు జనన నియంత్రణ ఏది?

## మధ్యలోనే నీరు గారిన లక్ష్యం.. నిరుపయోగంగా భవనాలు షెడ్లు

- చెత్తకుప్పల మధ్యలో విలువైన మందులు
- శిథిలావస్థలో భవన కేంద్రం ఆస్తులు
- లక్షలు పెట్టి కట్టి లక్షణంగా వదిలేస్తే ఎలా?
- కుక్కల ఉత్పత్తి నివారణ కొరకు కేంద్రం తెరుచుకునేనా..?

**భద్రాద్రి బ్యూరో, మహా:** వీధి కుక్కల సంఖ్యను తగ్గించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కేంద్రం అలంకారప్రాయంగా మిగిలిపోయింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాలో పట్టణ ప్రగతి నిధుల కింద రూ.40 లక్షలతో జంతు జనన నియంత్ర కేంద్రం భవనాలతో పాటు షెడ్లను నిర్మించి పూర్తి చేశారు. ఈ కేంద్రాన్ని 2022 సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న వనమా వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. కేవలం కొన్ని నెలలు మాత్రమే జంతు జనన నియంత్రణ నిర్వహణ విజయవంతంగా కొనసాగింది. కాలక్రమేన ఈ భవనంలో నిర్వహణ తగ్గుతూ పూర్తిగా నిరుపయోగంగా నిలిచింది. లక్షల రూపాయల నిధులను కేటాయించి భవనాలతో పాటు షెడ్లు ఇతర వసతులు ఏర్పాటు చేసిన కూడా నిర్వహణ తీరును గాలికి వదిలేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### లక్ష్యం నీరు గారింది...

వీధి కుక్కల బెడదను పరిష్కరించడానికి, వాటి జనాభాను నియంత్రించడానికి జంతు జనన నియంత్రణ కేంద్ర ఏర్పాట్ల లక్ష్యం నీరు గారింది. పర్యవేక్షణ లేకపోవడం వల్లనే కేంద్రానికి అలంకారప్రాయ జబ్బు పట్టుకుందని పలువురు విమర్శిస్తున్నారు. జంతు జనన నియంత్రణ అనేది ఒక నిరంతర ప్రక్రియ అని దీనికి ప్రభుత్వాలు ప్రజల సహకారం అవసరం అని సూచిస్తున్నాయి. ఈ కేంద్రంలో వీధి కుక్కలతో పాటు పెంపుడు కుక్కలు ఇతర జంతువులకు జనన నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తారు. అందుకు లక్షల రూపాయలు కేటాయించి అవసరమయ్యే పందులు ఇతర పరికరాలను సమకూర్చడం జరుగుతుంది. ఆపరేషన్ థియేటర్ షెడ్లు కార్యాలయ భవనాలు బోరు మోటారు విద్యుత్ పనులతో పాటు పారిశుధ్య పనులు చేపడతారు. సైతం నియమిస్తారు.

### రైటర్ బస్తీలో వీధి కుక్కల బెడద...

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా వార్డులలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ముఖ్యంగా రైటర్ బస్తీలో కుక్కల సైన్యం విచ్చల విడిగా సంచరిస్తుంది. కుక్కలతో పాటుగా కోతుల బెడద కూడా పెరగడంతో వాటి నియంత్రణకు బ్రేకులు వేసే నాధుడే కరువయ్యాడు. ఇళ్ల మధ్య స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కలను కోతులను పందులను కూడా నివారించాలని ప్రజలు సంబంధిత అధికారులకు వినతులు అందజేసిన పట్టించుకోకపోవడం విచారకరం. కుక్కల సమస్యపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఉపయోగంలోకి తేవాలి....**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైటర్ బస్తీ గొల్లగూడెం ఏరియాలో నెలల తరబడి నిరుపయోగంగా నిలిచిన జంతు జనన కేంద్రాన్ని తక్షణమే ఉపయోగములోకి తెచ్చే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పాము కాటుకుతో మహిళా మృతి

## గ్రామములో విషాదఛాయలు



**ముదిగొండ, మహా:** పత్తి చేలో పత్తి తీస్తుండగా విషపూరితమైన పాము కాటేసి మహిళా మృతి చెందిన సంఘటన మండల పరిధిలో పమ్మి గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండలపరిధిలో పమ్మి గ్రామానికి చెందిన జాలాది రాధ(50) అనే మహిళ తోటి కూలీలతో కలిసి గ్రామ సమీపాన తన పత్తి చేలో పత్తి తితకు,వెళ్లి పత్తి తీస్తుండగా ప్రమాదవశాత్తు రక్త పెంజర అనే విషపూరితమైన పాము కాటు వేయగా రాధ కేక వేయడంతో పక్కనే ఉన్న తోటి కూలి మహిళలు వెంటనే వైద్యం కోసం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది.దీంతో రాధ అకాల మృతితో కుటుంబసభ్యులతోపాటు, గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. మృతురాలు రాధకు భర్త, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లు ఐక్యతతోనే సాధించుకోగల్గుతాం: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం, మహా:** బీసీ కులాల వారందరం మరింత ఐకమత్యంతో పోరుసల్పితేనే న్యాయమైన హక్కులు, రాజ్యాధికారంలో సముచితమైన వాటా దక్కించుకోల్గుతామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమవుతుందని తెలిసి కూడా కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.బీసీ ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకుల సమావేశం హైదరాబాద్ అశోకా హెూటల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,బీసీ రిజర్వేషన్ల అంశంలో రేపోమాపో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడం పొరపాటు అన్నారు.ఎన్నికలలో ఏ విధంగానైనా గెల్వాలనే కుయుక్తులతో కాంగ్రెస్ అలవికాని హామీలెన్నో ఇచ్చి ప్రజలను నమ్మించి తీరా అధికారం చేపట్టాక మోసగిస్తున్నదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ నాయకులు పులి మీద స్వారీ చేస్తున్నారని,ఇక కిందకు దిగడమనేది చాలా కష్టంతో కూడుకున్నదన్నారు.మేం మునుపటి మాదిరి బీసీలం కాదని,దేశ కాల పరిస్థితులు అర్థం చేసుకుంటున్న తెలివైన వారమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# మురిపించిన ఆత్మీయ సమ్మేళనం



**కొత్తగూడెం టౌన్, మహా:** గతంలో చదువుకున్న విద్యార్థులు వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులంతా కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకుని మురిసిపోయారు. పాల్వంచ మండలం పాత పాల్వంచలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, రమా, వెంకటలక్ష్మి, శ్రీను, నాగమణి, గోవిందరాజు, వందమంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ భవానిమాతకు పంచామృతాభిషేకం

### సివిల్ డివైఎస్ఇ దారపు రెడ్డి ప్రవీణ్





**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ స్ మణుగూరు ఏరియాలోని కొండాపురం సిఎస్పీ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద సింగరేణి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు నిర్మించుకున్న శ్రీ భవానిమాత (కట్ట మైసమ్మ) ఆలయంలో దసరా ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ భవాని మాతకు పంచామృతాభిషేకం నిర్వహించారు. పదకొండు రోజుల నవరాత్రుల అనంతరం ఆదివారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సివిల్ పర్యవేక్షకులు జే నవీన్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ డివైఎస్ఇ దారపు రెడ్డి ప్రవీణ్ మాట్లాడుతూ.. రైల్వే ట్రాక్ పై పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరిపైనా అమ్మవారి దివ్యకటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అలాగే ప్రజలకు అన్నం పెట్టే సింగరేణి సంస్థ పదికాలాల పాటు చల్లగా అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని, మనం చేసే ప్రతి పనిలో దైవానుగ్రహం తోడవ్వాలన్నారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పాటు భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు నిర్వహించిన రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను, నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సివిల్ పర్యవేక్షకులు సివిల్ రైల్వే సైడింగ్ మేట్ అంగోత్ మంగీలాల్, కుంటా రవికుమార్, కాంట్రాక్ట్ కార్మికులు కుంటా కురుమూర్తి, గోవిందుల నాగేశ్వరరావు, జి శ్రీను, ఎం సాంబశివరావు, వి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల లబ్ధికోసమే బీజేపీ బొనాంజ

- జి.ఎస్.టి. పేరుతో 15 లక్షల కోట్ల దోపిడి
- పెరుగుతున్నసాంకేతిక మాయాజాలం
- ప్రజల్లో బలంగా ప్రజాస్వామిక భావజాలం
- సి.పి.ఐ రాష్ట్ర సమితి సమావేశంలో నారాయణ

**ఖమ్మం, మహా:** దేశంలో ఈ ఏడాది చివరిలో వచ్చే ఏడాది మొదటి త్రైమాసంలో పలు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయని ఎన్నికలలో లబ్ధికోసమే బీజేపీ ఎన్నికల బొనాంజపేరుతో ఆర్థిక లబ్ది చేకూరుస్తుందని సి.పి.ఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మెన్ కె. నారాయణ ఆరోపించారు. బీహార్ సహా పలు రాష్ట్రాలలో ప్రోత్సాహాలను అందిస్తూ ప్రజలను వంచించేందుకు ప్రయత్నిస్తుందని ఇందుకొరకు వేలకోట్ల రూపాయలను డంపు చేసిందని ఆయన తెలిపేరు. సి.పి.ఐ రాష్ట్ర సమితి సమావేశం ఆదివారం ఖమ్మం సరిగమ పంక్షన్హాల్లో దండి సురేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ డొల్లతనం దొంగ ఓట్లతో బయటపడిందన్నారు. బీజేపీ అంతా బాగున్నట్లు భ్రమింపచేస్తుందని వాస్తవానికి క్షేత్రస్థాయిలో బీజేపీ బలహీనపడుతుందని నారాయణ తెలిపారు. ప్రజల్లో ప్రజా స్వామ్యత భావజాలం బలంగా ఉందని బీజేపీ ప్రజా స్వామ్య వ్యతిరేక చర్యలను ప్రజలు నిరసిస్తున్నారని ఆయన తెలిపారు. జి.ఎస్.టి. తగ్గింపు వ్యవహారం కార్పోరేట్ కంపెనీల వండుగ ఆఫర్ లాంటిదని కంపెనీలు ధరపెంచి తగ్గిస్తుంటాయని జి.ఎన్.టి. తగ్గింపు కూడా అటువంటిదేనన్నారు. జి.ఎస్.టి.పేరుతో 9 ఏళ్ళ కాలం 15 లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రజల నుంచి లూటీ చేసిందని నారాయణ తెలిపారు. 16 లక్షల కోట్లు దోపిడి చేసిన 29 మంది కార్పోరేట్ అధిపతులకు కేంద్రప్రభుత్వానికి పెద్ద తేడాలేదన్నారు. దేశంలో డిజిటల్ దోఫిడి పెరిగి పోతున్నదని ఎ.ఐ. మాయాజాలం పెరిగిపోతున్నదని ఆయన తెలిపారు. ఎ.ఐ పేరుతో ఒక మాయా ప్రపంచాన్ని సృష్టించి దోపిడికి పాల్పడుతుం దన్నారు. పార్టీ శత సంవత్సరాల సంబరాల సందర్భంగా దేశవ్యాపితింగా జనసేవాదళ్ కార్యక్రమాలను విస్తృత పర్చాలని వేల మంది కార్యకర్తలను తయారు చేయాలని నారాయణ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, జాతీయ నాయకులు అజీజాపాషా, చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు టి.శ్రీనివాసరావు, ఈటి నర్సింహా, ఎం.ఎల్.సి. నెల్లకంటి సత్యం, బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.




### గెలుపే లక్ష్యంగా కార్యాచరణ కూనంనేని

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి అందుకనుగుణంగా పనిచేయాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. రాష్ట్రసమితి సమావేశంలో ఆయన కార్యకలాపాల నివేధికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర, జాతీయ మహాసభల నిర్ణయాలను వెల్లడించిన కూనంనేని స్థానిక పరిస్థితులకనుగుణంగా ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్ళాలని సైద్ధాంతిక, పార్టీ భావజాల ప్రచారం జరగాలని క్యాడర్కు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు ఒక్కో రకమైన సమస్యలతో రాజకీయ ఇబ్బందులెదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీల పట్ల ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతుందని అదే సమయంలో బి.ఆర్.ఎస్.లో ఇంటిపోరు, కాళేశ్వరం తదితర అంశాలు చర్చనీయ అంశాలయ్యాయన్నారు. బీజేపీ బి.సి. రిజర్వేషన్ల విషయంలో దొంగాట అడుతున్నదని కూనంనేని ఆరోపించారు. బి.సి. రిజర్వేషన్పట్ల రాజకీయ పార్టీలు ద్వంద విధానాన్ని అవలంభిస్తున్నాయన్నారు. పార్టీ శత సంవత్సర ముగింపు చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సత్తుపల్లి,మహా:** దసరా అంటే ఇష్టపడని వారంటూ ఉండరు ఎందుకంటే కులమత బేధాలు లేకుండా చిన్న పెద్దలు అందరూ కలిసి ఒకచోట కూడుకొని ఒకే కుటుంబంలో కూడుకొని కలయితే దసరా వేడుక. మండల పరిధిలో బేతుపల్లి గ్రామంలో వడ్లపూడి వారి వీధిలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ వేడుకకు లో అన్ని వర్గాలు కులమత బేధాలు లేకుండా అందరు పాల్గొని ఈ బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ నవరాత్రి వేడుకలలో అన్ని రకాల రంగురంగుల పూలను స్వీకరించి బతుకమ్మలు పేర్చి మేళతాళాలతో కోలాటాలతో ఊరేగింపులతో బతుకమ్మను సాగనంపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ పాల్గొని బతుకమ్మ ఆడి అందరు మన్నెల్ని పొందిన ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఏ కార్యక్రమానికి పిలిచినా ఇట్టే వచ్చే మా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయ దయానంద్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ దసరా శుభాకాంక్షలను బేతుపల్లి గ్రామ ప్రజలు తెలియజేశారు.ఎమ్మెల్యే మట్టా రాగమయ వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అక్కడ గ్రామ ప్రజలు కొనియాడారు.



## పీవీ కాలనీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సిఐటియు డిమాండ్

**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోనిపీవీ కాలనీ క్వార్టర్స్ చుట్టూ సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వల్లూరు వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో మాచారపు లక్ష్మణ్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి కాలంలో సింగరేణి క్వార్టర్స్ ప్రాంతంలోకి అనేకమంది ఆకతాయిలు ప్రవేశిస్తున్నారు. వీరు



ఎందుకు వస్తున్నారు, ఎవరికోసం వస్తున్నారు అనేది ఎవరికీ తెలియడం లేదు. దీంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ముఖ్యం గా మల్లారం స్పెషల్ డి, ఆర్డినరీ డి క్వార్టర్స్ వాసులు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. అలాగే పీవీ కాలనీ రోడ్లను బయటి వ్యక్తులు వినియోగించడం వల్ల స్థానికులకు అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. సమావేశంలో విల్సన్ రాజు, ప్రభాకర్రావు, నందం ఈశ్వరరావు, రామ్మూర్తి, టీవీఎం వి.ప్రసాద్, బుచ్చిరెడ్డి, బిక్షపతి, సుమన్, సాయి కృష్ణ, ముజఫర్, రామకృష్ణ, సంపత్, శ్రీకాంత్, విజయ్కుమార్, కిరణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్‌లో అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరపాలి

## ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సులో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

- ప్రభుత్వం స్పందించకుంటే రైతు పోరాటం ఉధృతం
- తుంబురు మహేశ్వర రెడ్డి బొంతు రాంబాబు , కె పుల్లయ్య





**ఖమ్మం, మహా:** ఆయిల్ ఫెడ్ సంస్థ లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని, రైతు నేత మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం స్వర్ణ భారతి కళ్యాణమండపం లో ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుంబూరు మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. సదస్సు లో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన సరైన పద్ధతి లో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వకపోవడం తో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తినప్పుడు భాధ్యత తో పరిష్కారం చేయకపోవడంతో రైతులు ఆయిల్ పామ్ సాగు కి రైతులు ముందుకు రావడం లేదని అన్నారు, భారత దేశంలో ఏభై లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నేరవేరలంటే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ధర పడిపోకుండా కనీస మద్దతు ధర టన్నుకు ఇరవై ఐదు వేల రూపాయలు నిర్ణయం చేయాలని కోరారు. బహుళ జాతి సంస్థలు ఒత్తిడి కి లొంగిన ప్రభుత్వాలు పామాయిల్, పత్తి దిగుమతి సుంకం తగ్గింపు, లేదా పూర్తిగా ఎత్తివేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఆయిల్ ఫెడ్ రైతులకు సరఫరా చేసిన మొక్కలు జన్యు పరమైన లోపం తో గెలలు రాక ఐదు నుంచి ఏడు సంవత్సరాలు పెంచి తోటలు తొలిగించే పరిస్థితి ఏర్పడింది అని అలాంటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు. ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు ప్రస్తావించేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు దృష్టి సారించాలని కోరారు. రైతు సంఘం నేతలు తుంబూరు మహేశ్వర రెడ్డి,బొంతు రాంబాబు మాట్లాడుతూ విదేశాల నుంచి ఆయిల్ పామ్ మొలకలు దిగుమతి చేసి ఆయిల్ ఫెడ్ సంస్థ నర్సరీ లో పెంచకుండా ప్రైవేటు యాజమాన్యాల నర్సరీ లో పెంచడం, వాటిని రైతులకు సరఫరా చేయడం ఆఫ్ టైప్ వచ్చి గెలలు రాక రైతులు ప్రభుత్వం కు, ఆయిల్ ఫెడ్ సంస్థ కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని కోట్ల రూపాయలు నష్టం పై సమగ్ర విచారణ జరిపి దోషాలను తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రభుత్వం పరిశ్రమలు ఉంటే 13 ప్రాంతాల్లో ప్రైవేటు యాజమాన్యాల లోనే సంస్థలకు అనుమతులు ఇచ్చి 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పంప్ సాగు చేయించడం అంటే భవిష్యత్తులో వేలాది మంది రైతులు ప్రైవేట్ కంపెనీల దయాదక్షిణాలపై జీవించాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చిన రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా పామాల్ పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్స్ కావడానికి వాతావరణంతో పాటు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ కూడా కారణమని విద్యుత్ ప్రైవేట్ పరం కాకుండా పామాయిల్ రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. ఆయిల్ ఫామ్ రైతులతో పాటు సంస్థ రైతులను అంతర్జాతీయ సంస్థలు జాతి ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ విధానాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని రైతులు చైతన్యవంతంగా తమకు జరుగుతున్న నష్టం పై సమిష్టిగా స్పందించాల్సిన అవసరం తరుణంలో మునిపన్నడు లేని విధంగా ముందుకు వచ్చిందని అన్నారు ఒక శాస్త్రీయమైన ప్రణాళిక అబద్ధంగా విస్తరించాల్సిన ప్రభుత్వం హడావుడిగా పెంపుదలకు ప్రయత్నం చేయటంతో దుష్ఫలితాలు వచ్చి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని దీనికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీదనే ఉందని అన్నారు. గతంలో గెలలు రాని మొక్కలు విషయంపైకేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన శాస్త్రవేత్తల బృందం నివేదికను బహిరంగపారచాలని డిమాండ్ చేశారు. కొకెర పాటి పుల్లయ్య,కారం శ్రీరాములు మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులకు అవసరమైన కలెక్షన్స్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఉమ్మడి కుటుంబం జిల్లాలో సాగును దృష్టిలో పెట్టుకొని పామాయిల్ పరిశ్రమలను ఆధునికీకరణ చేయాలని కోరారు రాజకీయాలకు అతీతంగా రైతులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరారు ఈ రాష్ట్ర సదస్సు లో రావు జోగి బాబు, చేలికాని వెంకట్రావు, దొడ్డ చక్రధర్ రెడ్డి వనపర్తి జిల్లా బుచ్చన్న నల్గొండ గురువారెడ్డి సూర్యాపేట సంగీత రెడ్డి, చింత నిప్పు చలపతిరావు, ధనమ్మ, పాషా, సత్యనారాయణ రెడ్డి, దొడ్డపనేని కృష్ణార్జున్, సంక్రాంతి పురుషోత్తం, కట్టా రాంబాబు , చావవేణు పాల్గొన్నారు

# కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి




**కూసుమంచి, మహా:** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం కూసుమంచి మండలం పర్యటించారు. మండలంలోని రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్రా రమేష్ నాయక్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి మంత్రి హాజరైయ్యారు. దంపతులకు పట్టు వస్త్రాలను అందించి ఆశీర్వదించారు. అందర్ని అప్యాయంగా పలకరించారు. ముందుగా రాజుపేట గ్రామానికి వచ్చిన మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాల్ రావు, సుధాకర్ రెడ్డి, బారీ శ్రీను, జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు షురూ



**బోనకల్ మహా:** దసరా మహెూత్సవాల సందర్భంగా రావినూతల గ్రామంలో గౌండ్ల బజారున గౌడన్నలు శ్రీ కనకదుర్గ అమ్మవారిని నెలకొల్పారు. 11 రోజులు కనకదుర్గ అమ్మవారికి 11 అవతారాలను అలంకరించి అమ్మవారి కి ప్రత్యేక పూజలు జరిపారు. కనకదుర్గమాత అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు బాగుండాలని, గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ సందర్భంగా అక్క చెల్లెలు ఆడపడుచులు రంగురంగు పువ్వులతో బతుకమ్మలను పేర్చి కొని అమ్మవారి సన్నిధానం నందు ఆటపాటలతో నృత్యాలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరిపారు. ఎంతో ఉత్సాహంతో దసరా నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించి ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కనకదుర్గ అమ్మవారి ఊరేగింపులో ఆడపడుచులంతా కోలాటాలతో, డప్పు చప్పులతో ,నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యర్రగాని పరుశురాం, బోయినపల్లి కోటయ్య, బంధం రామారావు,నరసింహారావు, కృష్ణ,నాగేశ్వరరావు, రామయ్య, నాగరాజు, ముంగి శ్రీను, మిరియాల రాము, గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు మరియు యూత్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చేరువులో ఈతకు వెళ్లి యువకుడు మృతి

**ఖమ్మం క్రైమ్ , మహా:** సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన యువకుడు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా మధిరలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామానికి చెందిన ఇలావరపు వంశి (19) తన స్నేహితులతో కలిసి ఆదివారం మధిర పెద్ద చెరువుకు వచ్చాడు. ఏడుగురు కలిసి ఈదుతూ కొంత దూరం వెళ్లి తిరిగి వస్తుండగా వంశీ నీటిలో మునిగి గల్లంతయ్యాడు.

# ఎంపీటీసీ బరిలో పూనేం లవ్ కుమార్

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం కోయగూడెం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ బరిలో అవకాశం కల్పించాలని వినతి పత్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ తదితరులు పాల్గొన్నారు



FOLLOW: @ANNTELUGU
6-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సినర్జీ ఉత్పత్తులతో ఫామాయిల్ మంచి దిగుబడి



**ఖమ్మం అర్బన్, మహా:** సినర్జీ ఉత్పత్తుల ద్వారా ఫామాయిల్ రైతులకు మంచి దిగుబడి వస్తోందని, గత 16 సంవత్సరాలుగా ఫామాయిల్ రైతులకు సినర్జీ ఆత్మ విశ్వాసంతో కూడిన ఆర్థిక భరోసా కల్పిస్తూ వస్తుందని సినర్జీ రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఫామాయిల్ రైతులు పాల్గొని "సీనర్జీ క్రాప్ ప్రొటెక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్" వారి ద్వారా మంచి దిగుబడికి కావలసిన సూచనలు, సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ యరమల వీరమోహన్ రెడ్డి మాట్లాడుతూ... సినర్జీ గ్రూపు స్థాపించి 16 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. దాదాపు 150 రకాల మందులు రైతుకు ఉపయోగపడే విధంగా నాణ్యతకు ఏ మాత్రం తీసిపోకుండా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సినర్జీ డెవలప్మెంట్ మేనేజర్ కట్ట వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ ఏరియా మేనేజర్ అభిమల్ల నాగేశ్వరరావు, సేల్స్ ఆఫీసర్స్ ఎస్.కె నాగుల్ మీరా, జి. ప్రతాప్, టి. సంతోష్, డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు

- హుటా హుటిన ఆసుపత్రికి తరలింపు
- గాయపడిన వారిని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పెద్దగుట్ట అటవీ ప్రాంతంలోనీ పత్తి చేలో పిడుగు పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాంపురం గ్రామానికి చెందిన కొర్ర ఝాన్సీ, కవిత, సంతోష్ అనువారు తమ పత్తి పంటను కోతుల బెడద నుండి కాపాడుకునేందుకు కాపలాగా వెళ్లారు. ఈ క్రమంలో శనివారం హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి తమ పంట పొలంలోని చెట్టును ఆశ్రయించారు. ఒక్కసారిగా వారికి సమీపంలో పిడుగు పడడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటా హుటిన ట్రాక్టర్ సహాయంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గాయాల నుండి బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసాని ఇచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లడి నరసింహారావు, జూలూరుపాడు మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# ఉద్యమ గుమ్మం నుంచి రణ నినాదం

## ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం

- చరిత్రలో నిలిచిపోయేలా శత వసంత ముగింపు సభ
- దేశ భక్తులుగా చెలామణి అవుతున్న దేశ ద్రోహులు
- సిపిఐ శత వసంత సభ ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశంలో వక్తలు
- హాజరైన నారాయణ, పువ్వాడ, కూనంనేని, పల్లా, రామకృష్ణ, మూర్తి, చాడ, అజీజ్

**ఖమ్మం,మహా:** ఉద్యమ గుమ్మం నుంచి రణ నినాదంతో పునరుత్తేజంతో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి జరగాలని సిపిఐ జాతీయ నాయకులు పిలుపునిచ్చారు. రానున్న కాలం కమ్యూనిస్టులదేనని కమ్యూనిస్టులు లేని వ్యవస్థ మనజాలదని విస్తరణకు పునరంకితం కావడమే -మనముందున్న కర్తవ్యమని వక్తలు పేర్కొన్నారు. సిపిఐ శత వసంతాల ముగింపు సభ డిసెంబర్ 26న జరగనున్న నేపథ్యంలో సన్నాహక -సమావేశం ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్లో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షులు డాఎ కె. నారాయణ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఖమ్మంకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆంధ్రా మహాసభ ద్వారా నైజాం పతనానికి నాంది పలికిన ఖమ్మంలో శత వసంత వేడుకల ముగింపు సభ జరగడం అభినందనీయమన్నారు. -పలు చారిత్రిక ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమైన ఖమ్మం శ్రామిక జనవాణిని వినిపించడంలో ముందు వరుసలో నిలిచిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ 1925 లోనే దున్నే వానికే భూమి అనే నినాదంతో భూ సమస్యను ఎజెండా మీదకు తెచ్చిందని నారాయణ తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా జరిగిన బహు పోరాటాలకు వేదికగా కమ్యూనిస్టు పార్టీ నిలిచిందన్నారు. బ్రిటిష్కు వ్యతిరేకంగా పోరాడి సంపూర్ణ స్వాతంత్ర్య నినాదాన్ని ఇచ్చిందే కమ్యూనిస్టులని అటువంటి పార్టీ ఇప్పుడు దేశంలోని ప్రజాస్వామ్యక వ్యవస్థల పరిరక్షణకు పునరంకితమవుతుందని ఛండీఘడ్ మహాసభ ఇదే పిలుపునిచ్చిందని నారాయణ గుర్తు చేశారు.

### ఆర్ఎస్ఎస్ అధికార కాంక్ష : పల్లా వెంకటరెడ్డి

ఆర్ఎస్ఎస్ఈ అధికార కాంక్ష అని వందేళ్ల చరిత్రలో ప్రజల గురించి ఏనాడు పనిచేసిన దాఖలాలు లేవని ఆర్ఎస్ఎస్ అంటే విభజన, - విధ్వంసం మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలిపారు. సన్నాహక సమావేశంలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ "ఉద్యమ గుమ్మం ఖమ్మంలో శత వసంత ముగింపు సభ జరగనుండడం గొప్ప విశేషమని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు ఒక సైద్ధాంతిక నిర్మాణంతో రాజకీయ లక్ష్యం కోసం పనిచేస్తున్నారని బలహీన పడవచ్చు కానీ పునరుత్తేజం తథ్యమని వెంకటరెడ్డి తెలిపారు. కమ్యూనిస్టులు -ఉంటేనే ఈ సమాజానికి, ఈ దేశానికి రక్షా అని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న దశలో మరింత ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు.

# గంగారంతండాలో యువ శాస్త్రవేత్త అశ్విని విగ్రహం

**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం, గంగారంతండాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నునావత్ అశ్విని గతేడాది ఛత్తీస్గఢ్ రాజధాని రాయ్పూర్లోని ఐసీఏఆర్- నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోటిక్ మేనేజ్మెంట్ (ఎన్ఐబీఎం)లో జరగనున్న సదస్సులో పాల్గొనడానికి తండ్రి నునావత్ మోతిలాల్ తో శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లే క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయ్యగూడెం ఆకేరు వాగును దాటే క్రమంలో కారు గల్లంతు అయ్యింది. దీంతో కార్లో ప్రయాణిస్తున్న డాక్టర్ అశ్వినితో పాటు తండ్రి మోతిలాల్ ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే.



# స్థానిక ఎన్నికల దిశలో రాజకీయ దుమారం

## రిజర్వేషన్లను తేల్చనున్న ఉన్నత న్యాయస్థానాలు..

- జడ్పీ పీఠం కోసం నేతల్లో హెూరాహెూరీ..
- రెండు జనరల్ సీట్లకే పందెం తీవ్రం..
- ఆశావాహుల్లో ఉత్కంఠ భరిత నిరీక్షణ!
- మణుగూరులో ఎన్నికల ఖర్చుకు వెనుకంజ



**మణుగూరు మహా:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం వేడెక్కింది. రిజర్వేషన్ల మార్పులతో పాటు ఉన్నత న్యాయస్థానాల్లో జరుగుతున్న విచారణలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతున్నాయి. ఈసారి భద్రాద్రి జిల్లా జెడ్పీ పీఠం జనరల్ కేటగిరీగా కేటాయించడంతో ప్రతి పార్టీకి ప్రతిష్ఠాత్మక పోరాటంగా మారింది. జిల్లాలో కేవలం దుమ్ముగూడెం, గుండాల జడ్పీటీసీ స్థానాలు మాత్రమే జనరల్ కేటగిరీకి రావడంతో, ఈ రెండు సీట్ల కోసం హెూరాహెూరీ పోటీ అనివార్యమైంది.

### జడ్పీ పీఠంపై నేతల కసరత్తు

కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక సాగుతుండగా, తుళ్లూరు బ్రహ్మయ్య, పోతిరెడ్డి వెంకటరెడ్డి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల లక్కినేని సురేందర్ కాంగ్రెస్ కండువా కప్పుకోవడం కూడా జడ్పీ పీఠంపై కొత్త సమీకరణాలకు దారితీసింది. పార్టీ అంతర్గతంగా సమీకరణాలు మారుతుండటంతో నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. బిఆర్ఎస్‌లో కూడా అభ్యర్థుల ఎంపికపై లోపల చర్చలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఏ పార్టీ ఎటు వైపు కదులుతుందన్నదే ఇప్పుడు చర్చనీయాంశం.

### మణుగూరులో పోటీ ఖర్చుతో వెనకడుగు..

%-% సత్తా చాటే సన్నాహాల్లో సిపిఐ..!

మణుగూరు మండల ప్రజాపరిషత్‌లో 11 ఎంపీటీసీ స్థానాల్లో 6 ఎస్టీ, 5 జనరల్‌గా రిజర్వ్ చేశారు. ఈ కేటాయింపుతో రేసులో ఉన్న పలువురు ఆశావాహులు వెనక్కి తగ్గారు. భారీగా పెరిగిన ఎన్నికల ఖర్చు కూడా పోటీలో ఉత్సాహం తగ్గించింది. అంత ఖర్చు పెట్టి గెలుస్తామా..? అన్న సందేహం చాలామందిలో నెలకొంది. అయితే సిపిఐ పార్టీ మాత్రం అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధమని ప్రకటించింది. కాంగ్రెస్‌తో పొత్తు చర్చలు జరుగుతున్నాయని జిల్లా కార్యదర్శి సాబీర్ పాష తెలిపారు. మరోవైపు టిడిపి నేతలు పోటు రంగారావు, వట్టం నారాయణదొరలు మహాకూటమి ఆధ్వర్యంలోనా.. లేదా స్వతంత్రంగా పోటీ చేయాలా అన్న దానిపై కసరత్తు కొనసాగిస్తున్నారు.

### కోర్టు తీర్పే రాజకీయ దిశ నిర్ణయించనుంది..!

స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ఉన్నత న్యాయస్థానాల్లో విచారణలు రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయనున్నాయి. హైకోర్టులో మాధవరెడ్డి పిటిషన్ విచారణలో ఉండగా, వంగా గోపాల్‌రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పై సోమవారం విచారణ జరగనుంది. ప్రభుత్వం తీసుకున్న రిజర్వేషన్ విధానాన్ని కోర్టులు సమర్థిస్తాయా, తిరస్కరిస్తాయా అన్న అంశంపైనే ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. తీర్పు అనుకూలంగా వస్తే కొన్ని పార్టీలకు ఊరటనిస్తే, ప్రతికూలంగా తీర్పు వస్తే సమీకరణాలు తారుమారవ్వడం ఖాయం. ఏది ఏమైనా, ఉన్నత న్యాయస్థానాల తీర్పు తెలంగాణ రాజకీయ భవిష్యత్తును మలచనుంది. రిజర్వేషన్ల రహస్యం వీడక ముందే, రాజకీయ రంగంలో హీటు తారాస్థాయికి చేరింది.–

### ఎన్నికల నిర్వహణ పనిలో అధికారులు..

రాజకీయ పార్టీలలో రాజకీయ వాతావరణం కొంత స్తబ్దుగా మరికొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీని అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించారు. మణుగూరు మండలంలో దాదాపు 60 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా వాటికి సంబంధించిన పనుల నిర్వహణలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఎంపీడీవో టి శ్రీనివాసరావు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరరావు, సిబ్బంది ఎన్నికల సామాగ్రి, నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన పనులలో నిమగ్నమయ్యారు.

# కొత్తగూడెంలో భారీ వర్షం

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని లోతట్టి ప్రాంతాలు నీట మునిగాయి. అంతేకాకుండా వరద నీరు ఇండ్లలో చేరింది. దీంతో పలు కుటుంబాల వారు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపైకి విధుల్లోకి వరదనీరు రావడంతో కొన్ని వాహనాలు సగం వరకు నీట మునిగాయి. శ్రీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ఏరియాలో కూడా వరదనీరు భారీగా చేరి ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది. అదేవిధంగా సుజాతనగర్ చుంచుపల్లి పాల్వంచ పరిసర ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. దీనికి తోడు ఉరుములు మెరుపులు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్రామాలలో చేతికి అందే దశలో ఉన్న పత్తి వరి పంట ఈ వర్షం వల్ల కొంత నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని కొందరు రైతు సంఘం నాయకులు వాపోయారు.





# భారీ వర్షాలతో తీవ్ర పంట నష్టం



**జూలూరుపాడు, మహా:** మండల వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న అకాల భారీ వర్షాలకు పత్తి, మిర్చి తో పాటు ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎంతో శ్రమకోర్చి, పెట్టుబడులు పెట్టి, సుమారు నాలుగు నెలలు పాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకొని తీర చేతికందే సమయంలో అకాల భారీ వర్షాలతో వాగుల పరివాహక ప్రాంతాలలో నీట మునిగి కొంత, తెగుళ్ల బారిన పడి కొంత, అధిక తేమశాతంతో ఎండిపోతు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ క్రమంలో రైతులు దిక్కు తోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఆదివారం మండల పరిధిలోని పాపకొల్లు, ఎనక తండా, బొజ్జ తండా పంట పొలాలను రైతులతో కలిసి సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అకాల భారీ వర్షాల వలన తీవ్రంగా పంట నష్టం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పంటలను పరిశీలించాలని ఆయన కోరారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధర్మసోత్ రాంబాబు, ధర్మ, మాలోత్ స్వామి, జాటోత్ బాలు, ధర్మసోత్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**ఇల్లందు, మహా:** తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆదివారం ఇల్లందు, టేకులపల్లి మండలాల్లో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోదెం వీరయ్య , ఇల్లందు నియోజకవర్గ గౌరవ శాసన సభ్యుడు కోరం కనకయ్య హాజరై, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, “స్థానిక సంస్థల అభ్యర్థుల కోసం కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి. ఒక్కరినొకరు విభజించకుండా పని చేయడం ముఖ్యంగా అవసరం” అన్నారు. డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య మాట్లాడుతూ, “ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాది. భరోసా, సత్యాన్ని ప్రజలకు చేరవేయడం ముఖ్య” అని పేర్కొన్నారు. సభకు జిల్లా నాయకులు కోరం సురేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మయ్య, నాగసీతారాములు, మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు టేకులపల్లి, ఇల్లందు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, టౌన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ



**జూలూరుపాడు, మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ పార్టీ అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో పొన్నెకంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, అన్ని ఎంపీటీసీ స్థానాల్లో సిపిఐ అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలంలో ప్రజల పక్షాన సిపిఐ నిలబడి ఎన్నో పోరాటాలు చేసిందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కలిసొచ్చే పార్టీల పొత్తుల అవగాహనతో ముందుకు వెళ్తామని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ లో సిపిఐ వందవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో భారీ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, గుండెపిన్ని మధు, యాస రోశయ్య, వలమల్ల సామేలు, కిలారి ముత్యాలు, గుడిమెట్ల సీతయ్య, తూము కోటయ్య, చిమట ముత్తయ్య, కంపసాటి నాగేశ్వరరావు, కొండా వీరయ్య, బరగడ రమేష్, పాలెపు ప్రభాకర్, చీమకుర్తి సంతోష్, కొండల్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

08
FOLLOW: @ANNTELUGU
6-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## రైతుల వినూత్న నిరసన

**పొలాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్న అన్నదాతలు**

**తల్లాడ,మహా:** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో పొలాలకు వెళ్లే ఊటవాగుకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని ఆదివారం ఆ గ్రామ రైతులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలో ఉన్న ఆ ఊటవాగులోకి దిగి ఎలా వెళ్లాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఓట్ల కోసం నిత్యం తిరిగే నేతలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ప్రధాన సమస్య అయిన ఈ సమస్యను పరిష్కరించేంతవరకు ఓట్లు కూడా వేసేందుకు ముందుకు రామని భీష్మించుకుని కూర్చునే పరిస్థితి నెలకొంది. వివరాలు ప్రకారం.. మల్లవరం గ్రామం నుండి లోల్లూరుగూడెం తో పాటు పరిసర పొలాలకు వెళ్లాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ వాగు కింద వందలాది ఎకరాలు సాగు విస్తీర్ణం జరుగుతాయి. అయితే వాగు ఉండటం వల్ల రైతులు అటువైపు వెళ్లేందుకు వాగులో నీరు ఉండటం వల్ల వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అదే కాకుండా మహిళ రైతులు అయితే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన అనేక మంది రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ తో పాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మల్లవరం గ్రామ రైతులు ఆ వాగులోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని అంటున్నారు. రైతులకు న్యాయం చేస్తామని చెబుతున్న నేతలు ఈ సమస్యను పరిష్కరించడంలో వెనకడుగు వేస్తున్నారని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కల్పించుకొని ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తల్లాడలో తెలుగుదేశం ఒంటరిగా పోటీ

**సత్తుపల్లి నియోజకవర్గం కేతినేని ఆధ్వర్యంలో సమావేశం నడిపించిన టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరాజు**



**తల్లాడ, మహా:** జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులు ఒంటరిగా పోటీ చేయనున్న టిడిపి,, ఎప్పుడు నరికేరి తల్లాడ మండల టిడిపి అధ్యక్షతన సమావేశమైన టిడిపి నాయకులు,, ఒంటరి పోరుకు ఆమోదం తెలిపిన టిడిపి మండల గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురైతే.. అందుకు అనుగుణంగా వ్యూహాన్ని మార్చుకుని 'ప్లాన్ బీ'ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైనట్టు సమాచారం. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన, మొత్తంగా 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుపై న్యాయస్థానాల్లో ప్రతికూల తీర్పులు వస్తే.. ఏం చేయాలనే దానిపై పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు ఈ నెల 6న సుప్రీంకోర్టులో, 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నాయి.తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీ నుండి ఎంపీటీసీ సర్పంచ్ టిడిపి పోటీ ఒంటరిగా చేయనున్నది. ఈ దశలో రిజర్వేషన్ల పెంపుదలను ఆమోదించలేమని, అదేవిధంగా ఎలాంటి నిలిపివేత ఆదేశాలు జారీ చేయలేమని తెలిపింది. ఒకవేళ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసినా.. పిటిషన్లు ముందే దాఖలు చేసినందున మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని తెలిపింది. తాము ఇచ్చే తీర్పు మేరకే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తేల్చి చెప్పింది. దీంతో 8న కోర్టు ఏం తేలుస్తుందన్నదానిపై ఆసక్తి నెలకొంది.

### పాత రిజర్వేషన్ల ప్రకారమూ సిద్ధమే

సుప్రీం, హైకోర్టుల్లో వ్యతిరేక తీర్పులు వస్తే పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే (50 శాతానికి లోబడి) ఎన్నికలు నిర్వహించేందుకు కూడా పీఆర్ శాఖ సన్నాహాలు చేసుకుంటున్నట్టు చెబుతున్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్టీ, ఎస్సీల రిజర్వేషన్లను ఖరారు చేసినందున, వాటిని అలాగే ఉంచి గతంలో మాదిరిగా బీసీలకు 23 శాతం రిజర్వేషన్ల కల్పనకు మొగ్గుచూపే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఓటర్ల జాబితాల ఆధారంగా గ్రామపంచాయతీల్లోని వార్డులవారీగా ఫొటోలతో కూడిన ఓటర్ జాబితాలు ఇప్పటికే సిద్ధమయ్యాయి.

### మరో నెల వేచి చూస్తే ఎలా ఉంటుంది?

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే పట్టుదలతో ఉన్న పక్షంలో అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకునే గడువు వరకు వేచి ఉండే అవకాశం లేకపోలేదని అధికారపార్టీ నేతలు చెబుతున్నారు. పెండింగ్ బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్‌లు మూడు నెలల్లోగా తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి ఆమోదం పొందినట్టు భావించాలని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పిన విషయం తెలిసిందే.

## కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర





**కారేపల్లి, మహా:** ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ జాతర నాలుగో రోజు కొనసాగుతుంది. ఆదివారం సెలవు దినం కావడంతో జాతరకు రద్దీ పెరిగింది. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర సోమవారంతో ముగియనుంది. దేవదాయ శాఖ అధికారులు సోమవారం జాతర ఉండి ఆదాయం లెక్కించనున్నారు జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చివరి దశకు చేరుకోవడం అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ జాతరకు ఖమ్మం రూరల్ ఏసిపి పరిధిలోని పోలీస్ స్టేషన్ల నుండి ఎస్ఐలను సిబ్బందిని వినియోగించారు పోలీసు అధికారుల నిరంతర నిఘా, పర్యవేక్షణ తో జాతర సాఫీగా సాగింది. జాతర కు శనివారం కురిసిన వర్షం కొంత ఆటంకం కలిగించిన తర్వాత భక్తులు యధావిధిగా జాతరను సందర్శించారు.

## ప్రజా పోరాటాలే ఆయుధం




**కారేపల్లి, మహా:** ప్రజా పోరాటాలే సీపీఐ(ఎం) ఆ యుధమని ప్రజల కోసం పనిచేసిన వారిని గెలిపించుకునే చైతన్యం ప్రజలకు రావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, కెవిపిఎస్ జిల్లా నాయకులు తలారి దేవప్రకాష్ అన్నారు. కారేపల్లి భాగం రామనర్సయ్య భవన్ లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడి వారు సమస్యలు పరిష్కరించే సత్తా సీపీఐ(ఎం) కు ఉందన్నారు. ప్రజా ప్రతినిధులుగా సీపీఐ(ఎం) బలపరిచిన వ్యక్తులతో నీతివంతమైన పాలన, పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. సీపీఐ(ఎం) ప్రాతినిధ్యంతో గతంలో పోడు హక్కులు, అభివృద్ధి పనులు సాధించుకున్నట్లు, సామాన్యులకు రక్షణ ఉన్న విషయం గుర్తు చేశారు.